శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## లండన్ లో మంత్రి నారాయణ పర్యటన

**అమరావతి నిర్మాణమే లక్ష్యం**
**లండన్ నగర ప్రణాళికను పరిశీలించిన మంత్రి నారాయణ**
**నగర నిర్మాణం రవాణా సౌకర్యాలు**
**లండన్ సిటీ మినియేచర్‌ను పరిశీలించిన మంత్రి బృందం లండన్ ప్లానింగ్ డైరెక్టర్‌తో అమరావతి కోసం స్పెషల్ ప్రెజెంటేషన్**
**వేస్ట్ టు బెస్ట్: బాటర్సీ పవర్ స్టేషన్ పునరుద్ధరణను చూసి ఫిదా అయిన మంత్రి**



**నెల్లూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరా వతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర పురపాలక మరియు పట ్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం లండన్‌లో పర్యటిస్తోంది .తొలి రోజు పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం లండన్‌నగర నిర్మాణ శైలిని, అభి వృద్ధి ప్రణాళికలను మంత్రి బృందం క్షుణ్ణంగా పరిశీలిం చింది ..సిటీ ఆఫ్ లండన్ కార్పొరేషన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ గిన్ రిచర్డ్స్ (Gwyn Richards) తో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. లండన్ నగరం ఎదుగుదల, మాస్టర్ ప్లాన్ రూపకల్పన, మరియు రవాణా సౌకర్యాల అనుసంధానంపై గిన్ రిచర్డ్స్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి బృందానికి వివరించారు. లండన్ సిటీ మినియేచర్ ద్వారా భవన నిర్మాణాల లేఅవుట్, పర్యావరణ పరిరక్షణ మరియు ఆధునిక రవాణా వ్యవస్థలను మంత్రికి ప్రత్యక్షంగా చూపించారు. మధ్యాహ్నాం మంత్రి బృందం చారిత్రాత్మక బాటర్సీ పవర్ స్టేషన్‌ను సందర్శించింది. ఒకప్పుడు మూతపడిన పవర్ స్టేషన్‌ను, ప్రస్తుతం ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక మరియు వాణిజ్య కేంద్రంగా ఎలా మార్చారో అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాత కట్టడాలను ఆధునికీకరించి పర్యాటకులను ఆకర్షించే విధానంపై మంత్రి ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ పర్యటనలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. లండన్ పర్యటన అనంతరం ఈ బృందం తదుపరి అధ్యయనం కోసం దోహా (ఖతార్) వెళ్లనుంది.

## సరికొత్త ఆలోచనలతో జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** జిల్లాలో పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేస్తూ పాలు, మాంసం, కోడిగుడ్ల ఉత్పత్తిని గణనీయంగా పెంచే దిశగా సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాల్సి న అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పశుసంవర్ధక శాఖ ప్రగతిపై ఆ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల వివరాలను వివరించారు. అనంతరం పాడి, పౌల్ట్రీ రంగాల అభివృద్ధికి చేపట్టాల్సి న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అధికారుల అభిప్రాయాలను సేకరించి విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగం తరువాత పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలు అత్యంత కీలకమైనవని, వినూత్న ఆలోచనలతో పాడి పరిశ్రమను జిల్లాలో అగ్రస్థానంలో నిలబెట్టవచ్చని తెలిపారు. పశుసంవర్ధక రంగం రైతులకు నిరంతర ఆదాయ వనరుగా మారే అవకాశాలు అపారం గా ఉన్నాయని, దీనివల్ల జిల్లా జిడిపి వృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పంట నష్టాల కారణంగా వ్యవసాయంపై ఆధారపడే రైతులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో పాడి, పౌల్ట్రీ, మేకలు-గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాలు రైతులకు అదనపు ఆదాయం అందించే కీలక సాధనాలుగా మారుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాలు మాత్రమే కాకుండా మాంసం, కోడిగుడ్ల ఉత్పత్తి పెంపుపై కూడా రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆధునిక పౌల్ట్రీ యూనిట్లు, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ, మేకలు-గొర్రెల పెంపకం వంటి కార్యక్రమాల ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పథకాలు, రుణాలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ నిర్వాహకులకు విద్యుత్ సబ్సిడీలు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ విషయమై సత్వరమే చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. పాడి, పౌల్ట్రీ పరిశ్రమతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి సారిస్తే గ్రామీణ ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా పశుసంవర్ధక శాఖ అధికారులు తమ పరిధిలోని మండలాల్లో పాడి, పౌల్ట్రీ, పశుపోషణ పరిశ్రమలకు ఉన్న అవకాశాలను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. రైతులు, యువత ముందుకు వచ్చి పాడి-పశుసంవర్ధక రంగాల్లో పెట్టుబడి పెట్టి జిల్లాను పాడి పరిశ్రమలో ముందంజలో నిలిపేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజకుమారి, గంగా భవాని, పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి చేపట్టిన ప్రయత్నాలు ఏంటి?

**లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న**



**నెల్లూరు రూరల్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రయత్నాలు వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేంకు సోమవారం లోక్‌సభలో కేజీబీవీల అంశంపై పలు ప్రశ్నలు వేశారు. రాష్ట్రంలో 587 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు గాను 490 మాత్రమే పనిచేస్తున్నాయనేది నిజమేనా అని ఆరాతీశారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో కెజిబివిలలో బాలికలు, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, దివ్యాంగుల నమోదు వివరాలు, జిల్లా వారీగా డ్రాపౌట్ రేటు, రిటెన్షన్ రేటు, ఉపాధ్యాయవిద్యార్థి నిష్పత్తి కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 587 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉండగా.. వాటిల్లో 546 పని చేస్తున్నాయన్నారు. మిగతా కెజిబివిల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని కెజిబివిలలో ఉపాధ్యాయవిద్యార్థి నిష్పత్తి 1:21 గా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కేజీబీవీల్లో డ్రాపౌట్ రేట్ 0.81 శాతం ఉందన్నారు. రాష్ట్రంలోని 587 కేజీబీవీల్లో 277 టీచింగ్, 1095 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కేజీబీవీల్లో ఉపాధ్యాయుల నియామకం మరియు ఇతర సేవా విషయాలు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల పరిధిలోకి వస్తాయని, వీటిల్లో ఖాళీలను భర్తీ చేయడం నిరంతర ప్రక్రియ అని చెప్పారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కావలి కచేరిమిట్టలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు 26వ తేది నుంచి మార్చి నెల 7వ తేది వరకు అత్యంత భక్తిశ్రద్దలతో వైభవంగా జరుగు 31వ సంవత్సర బ్రహ్మోత్సవాల పోస్టర్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెం కటక్రిష్ణారెడ్డి అవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడతూ గత 30ఏళ్ళు నుండి అద్యాత్మిక శోభతో గోవిందనా మస్మరణాలతో ఉత్సవాలు చేయడం శుభపరిణామం అని స్వా మివారి ఆశీస్సులు అందరికి ఉండాలి తెలియజేశారు. కొండ బిట్ర గుంట, కచ్చేరి మిట్టలో ఒకేసారి ఉత్సవాలు జరగడం చాలా ఆనం దదాయకమని తెలిపారు. ఆలయ కమిటీ వారు ప్రతిసంవత్సరం కూడా కనివిని ఎరుగని రీతిలో ఉత్సవాలు నిర్వహిస్తూ స్వామివారిని పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రజలందరికి స్వామివారి కృప కటాక్షాలు అందజేస్తున్నారని తెలిపారు. పోలీసు, సానిటరీ, విద్యుత్‌పరంగా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యమ్రకంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అన్నవరం వెంకటసత్యనారాయణ, ప్రధాన అర్చకులు బూర్రా శేషాచార్యులు, సభ్యులు నరహరి హరిబాబు, తిరివీధి ప్రసాద్, మారుతిరావు, హనుమకుమార్, ఆలహారి నరసిం హరావు, కరుణాకర్ పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షిసమేత మల్లికా రున స్వామి దేవస్థానంలా ఆలయ ప్రాం గణంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులువిశ్వనాధం సుబ్బరామయ్య స్వామి వారికి అభిషేక పూజలను సాంప్ర దాయబద్దంగా నిర్వహించారు. స్వామివారికిపల్లకి సేవ కార్యక్రమాన్నికన్నులపండువగా నిర్వహించారు. ఉభయకర్తలుగా శివభక్త బృందం వ్యవహరించారు. మాజీ శివాలయం చైర్మన్ సురేష్, మాజీ ధర్మకర్త పాటూరు మోహన్, భక్తులు ఉన్నారు.

# పెన్నా ఇసుకలో దాగిన శైవ వైభవం తిరిగి వెలుగులోకి

**పరశురాముడు ప్రతిష్టించిన శివలింగం గుర్తింపు..**
**ఆనం కృషితో నాగేశ్వరాలయానికి పూర్వ వైభవం**
**నూతన ఆలయ నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు**



**చేజర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో పెరుమాళ్ళపాడు గ్రామం సమీపంలో పెన్నా నది ఇసుక మేటల్లో కలిసిపోయిన పురాతన నాగేశ్వర స్వామి ఆలయానికి మళ్లీ పూర్వ వైభవం రానుంది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో నూతన ఆలయ నిర్మాణానికి రూ.1 కోటి 50 లక్షలు నిధులు మంజూరవ్వడంతో శైవ భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**రెండు నెలల తవ్వకాల్లో వెలుగు చూసిన చరిత్ర** దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా చేపట్టిన తవ్వకాల్లో అత్యంత ప్రాచీనమైన శైవక్షేత్ర అవశేషాలు వెలుగులోకి వచ్చా యి. ఈ తవ్వకాల్లో పరశురాముడు ప్రతిష్టించిన శివలింగం గుర్తించబడింది. ఈ శివలింగాన్ని గ్రామ స్తులు తరతరాలుగా నాగేశ్వర స్వామిగా పూజిస్తూ వచ్చారని పూర్వికులు చెబుతున్నారు.

**14వ శతాబ్దం నాటి ఆలయం.** గ్రామ పెద్దల కథనాల ప్రకారం ఈ ఆలయం 14వ శతాబ్దానికి చెందినది. పెన్నా నదిలో కాలక్రమేణా ఇసుక మేటలు ఏర్పడటం, పడ మటి గాలుల తీవ్రత పెరగడంతో సుమారు 200 సంవత్సరాల క్రితం అప్పటి గ్రామస్తులు ఆ ప్రాం తాన్ని వదిలి నదీ తీరానికి కొంత దూరంలో నూతన గ్రామాన్ని నిర్మించుకున్నారు. అప్పటి నుంచే ఆల యం క్రమంగా ఇసుకలో కూరుకుపోయింది.

**..వందల ఎకరాల ఆలయ భూములు** ఈ నాగేశ్వరాలయానికి అప్పట్లో వందల ఎకరాల భూములు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. కాలక్రమంలో ఆలయ ప్రాధాన్యత తగ్గడంతో ఈ చారిత్రక క్షేత్రం గుర్తింపును కోల్పోయింది.

**..కరోనా కాలంలో యువకుల చొరవ** కరోనా సమయంలో పెన్నా నది తీర ప్రాంతంలో సంచరిస్తున్న గ్రామ యువకులు ఈ పురాతన నాగేశ్వర స్వామి ఆలయ అవశేషాలను గుర్తించారు. అప్పట్లో కొంత ఇసుకను తొలగించగా ఆలయ శిఖరం బయటపడింది. అప్పటి నుంచి గ్రామస్తులంతా ఐక్యంగా ఆలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి వెంటనే చర్యలుచేపట్టారు.

**విగ్రహాల దర్శ నానికి భక్తుల వెల్లువ** తాజాగా జరిపిన తవ్వ కాల్లోనాగేశ్వర స్వామి, నందీశ్వరుడు, పార్వతి అమ్మ వారు, విఘ్నేశ్వర స్వామి విగ్రహాలు వెలుగులోకి రావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఈ అరుదైన పురాతన విగ్ర హాలను దర్శించుకునేందుకు భక్తులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.











**..నూతన ఆలయానికి స్థలం మంజూరు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**
ఈ ఆలయం పట్ల ప్రత్యేక దృష్టి సారించి దేవాదాయ శాఖ నుంచి నూతన ఆలయ నిర్మాణానికి స్థలం కూడా మంజూరు చేశారు. త్వరలోనే శాస్త్రోక్తంగా, ఆధునిక సౌకర్యాలతో నూతన నాగేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నారు.

**..శైవక్షేత్రంగా మళ్లీ పెరుమాళ్ళపాడు.** శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న నాగేశ్వరాలయం పునరుద్ధరణతో పెరుమాళ్ళపాడు ప్రాంతం మరోసారి ప్రఖ్యాత పర్యాటక క్షేత్రంగా మారనుంది.

## అర్జీదారులతో కిక్కిరిసిన పరిష్కార వేదిక



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్సు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కృష్ణ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ వాసుమతి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గత వారం పరిష్కార వేదిక సెలవదినం రావడంతో ఈ సోమవారం అర్జీదారులతో కలెక్టరేట్ ప్రాంగణం కిక్కిరిసింది. 10 గంటలకు మొదలైన అర్జీల స్వీజరానా, మధ్యాహ్నాం మూడు గంటల వరకు అర్జీదారులతో కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో ఆర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్రియల్ఎ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. రేపు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా అధికారులతో శాసనసభ అంచనాల కమిటీ సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన రికార్డులను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

**- అధికారుల తప్పిదానికి పింఛను రాలేదు - వృద్ధురాలి ఆవేదన** అధికారుల తప్పిదం వల్ల పేద వృద్దురాలికి పించను మంజూరు కాక తీవ్ర ఆవేదన చెందుతోంది. మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన దున్నోతల నారాయణమ్మకు అన్ని అర్హతలు ఉన్నా కూడా వస్తున్న పించను రద్దు చేశారు. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదికలో జిల్లా అధికారులకు సమస్యను విన్నవించేందుకు వచ్చింది.

**- హామీలను అమలు చేసేలా చూడాలి** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో వడ్డెరకు ఇచ్చిన హామిలను అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్నా ఏ ఒక్క హామిని అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులపై పెద్ద ఎత్తున దాడులు, హత్యలు, అత్యా చారాలు, దౌర్జన్యాలు, జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సామాజిక రక్షణ చట్టం జీఓ తెచ్చి చట్టాన్ని అమలు చేయాలని ఇమాండ చేశారు. వడ్డెరలకు ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు నగదు బదిలీ చేయాలని, వడ్డెర అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్కు బడ్జెట్లో రూ. 1000కోట్లు కేటాయించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజాసమస్యల పరిష్కారవేదికలో అధికారులకు అందచేశారు.

**- ఇసుక అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయాలి** కలువాయి మండలం నూకనపల్లి, తెలుగురాయం గ్రామాల్లో అక్రమ ఇసుక తవ్వకాల వల్ల వ్యవసాయ భూములు, భూగర్భ జలమట్టాలు తీవ్రంగా ప్రభావితమవుతన్నాయని, వెంటనే ఇసుక అక్రమ తవ్వకాలు నిలుపుదల చేసేలా చూడాలంటూ ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పొలాల్లోని బోర్లు, బావుల్లో నీటి మట్టం గణనీయంగా తగ్గి పోయిందని, సాగునీరు అందక పంటలు ఎండిపతున్నాయని, రైతుల జీవనాధారం పూర్తిగా ప్రమాదంలో పడటం జరిగిందంటూ విన్నవించారు. వెంటనే ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేసి భూగర్భ జల వన రులను కాపాడాలని, బాధ్యులైన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలంటూ విన్నవించారు.

- పరిష్కార వేదికకు 600 పైచిలుకు అర్జీలు సోమవారం పరిష్కార వేదికలో రికార్డు స్థాయిలో 600 పైచిలుకు నమోదు కావడం విశేషం దీంట్లో రెవెన్యూ 273, మున్సిపాలిటీ 62, సర్వే 33, పోలీస్ 24, తదితర శాఖలు మరిన్ని ఉన్నాయి.

## ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ




**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అజిత వే జెండ్లతో పాటు పలువురు అధికారులు పా ల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించా రు. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సం బంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదుదారులను మాట్లాడించి, వారికి తక్షణమే ఉపశమనం కలిగించే విధంగా ఎస్పీ తగిన చర్యలు తీసుకున్నారు. ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 180 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఆత్మకూరుకి చెందిన వ్యక్తి బీటెక్ వరకు చదువుకున్నట్లు, బెంగళూరులో కడపకు చెందిన కొండారెడ్డి, అశ్విన్ అనే వ్యక్తులు సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి ఒకటిన్నర లక్ష నగదు తీసుకుని జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. పొదలకూరుకి చెందిన మహిళ, తన భర్త యాక్సిడెంట్‌లో మరణించినట్లు, పొదలకూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు, తన మరణంపై అనుమానం ఉందని, లోతుగా దర్యాప్తు చేసి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లూరు పరిధికి చెందిన వ్యక్తి గొర్రెలు మేపుకొని జీవి స్తున్నట్లు, రామతీర్థంకు చెందిన భాస్కర్ అనే వ్యక్తి రూ. 4 లక్షలకు గొర్రెలు కొనుగోలు చేసి నగదు ఇవ్వకుండా అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. అడిషనల్ యస్. పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష, రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీ ని వాసులు రెడ్డి, పిసిఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్‌బి 2 సీఐ శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌కు విచ్చేసిన సద్గురు శ్రీ మధుసూదన్‌సాయి






**అల్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శిష్యుడు సద్గురు శ్రీ మధుసూదన్‌సాయి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో అల్లూరులోని దేవిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్‌కు విచ్చేశారు. ఆయనకు డిఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల, కావలి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవి చంద్ర, ట్రస్టు సభ్యులు ఘన స్వాగతం పలికారు. సద్గురు మదుసూదన్‌సాయి ట్రస్ట్‌లోని విద్య, వైద్యసేవలను సందర్శించారు. సద్గురు మాట్లాడుతూ శ్రీ సత్యసాయిబాబ ఎప్పుడు చెబుతుండే వారు మానవసేవే మాదవసేవ అని గ్రామానికి సేవ చేస్తే రాముడికి సేవ చేసినట్లేనని తెలిపారు. వన్‌వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ ట్రస్ట్ సహకారంతో డిఎస్ఆర్ ట్రస్ట్‌లోని అసుపత్రి వైద్యసేవలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. హెలిక్యాప్టర్ నుండి చూస్తే అల్లూరు చాలా మంచి వాతావరణం గల ప్రదేశం అని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకొన్నామని తెలిపారు. తమ ట్రస్టు సహకారంతో ముందుగా ఇక్కడ వైద్యసేవలు మరింత చేయగలనమి అవి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సద్గురు సాయి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ రవిచంద్రలను సత్కరించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల, కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ట్రస్ట్‌లోని పాఠశాల, వైద్యశాల, స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, దేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కుటుంబసభ్యులు, అడ్మిన్ మేనేజర్ అనీల్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, పోలీస్ ఉన్నత అధికారులు, గ్రామస్థులు, ట్రస్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లపై మాంసపు వ్యర్థాల దుర్గంధం

**- మాంసపు వ్యర్థాల తరలింపును కట్టడి చేయాలని ప్రజల వేడుకోలు**



**దగదర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** దగదర్తి మండలం కేకే గుంట గ్రామ రోడ్లపై మాంసపు వ్యర్థాలను తరలి స్తున్న వాహనంలో నుండి వ్యర్థ పదార్థాలు పడడంతో కేకే గుంట గ్రామస్తులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు రెండు మూడు లారీలు దగదర్తి మండల ప్రాంతం నుంచి చేపల చెరు వులకు తరలిస్తున్నారు. ఆ లారీలు గ్రామాల మీదుగా పోతుంటేనే భరించలేని దుర్వాసన చాలా సేపు వస్తుందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గతంలో ఎన్నో సార్లు అధికారులకు తెలిపినా ఫలితం లేకపోయిందని అక్కడి వాస్తవ్యులు వాపోతున్నారు. చికెన్ వ్యర్థ పదార్థాల లారీని రాకుండా ఆపేలా చూడాలని సంబంధిత అధికారులను దగదర్తి మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## విద్యుత్ భవన్ నెల్లూరు నందు నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ



**నెల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త -వైద్యం** జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి కార్యక్రమానికి మొత్తం 3 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘ వేంద్రం తెలిపారు. ఈ ఫిర్యాదులు ము ఖ్యంగా షార్ట్ పోల్స్, లూస్ లైన్స్, లో వోల్టేజి సమస్య లు, వ్యవసాయ నూతన సర్వీసులు, గృహ విద్యుత్ సర్వీసులకు ట్రైటిల్ ట్రాన్స్‌ఫార్మర్ తది తర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని, వాటిని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే తెలియజేసి, రెక్టిఫికేషన్ పూర్తి చేసిన అనంతరం తిరిగి ఫొటోతో సహా నివేదిక పంపించాలని ఆదేశించామని తెలిపారు. రాఘవేంద్రం మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకమే విద్యుత్ శాఖకు బలం అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన బాధ్యత అనివ్యాఖ్యానించారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం ఈ డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## ప్రజా సమస్యలపట్ట పరిష్కార దిశగా కృషి చేయండి

**కలువాయి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపట్ల అధికారులు స్పందించి పరిష్కార దిశగా కృషి చేయాలని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా పేర్కున్నారు. స్దానిక మండల పరిషత్ కార్యలయ నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ముఖ్య అతిధిగా కురుగొండ్ల పాల్గోన్నారు. ఈ సందర్బంగా అర్జీ దరాల నుండి అర్జీలు స్వీకరి ంచారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు ఉండాలని తెలియజేశారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాను సారం .ఈనేపద్యంలో అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని కురుగొండ్ల అన్నారు. మండలంలోని తెలుగు రాయపురం గ్రామం నందు ఇటీవల యూరియా పంపిణి వద్ద జరిగిన టిడిపి –వైసిపి కార్యకర్తల ఘర్షణలో బాధితుడైన టిడిపి కార్యకర్తను ఆయన పరామర్శించారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు కృష్ణారెడ్డి, ఎంపిడిఒ శైలజా,పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘరామిరెడ్డి,సొసైటీ అద్యక్షులు జగదల్‌నాయుడు, వెంకటేశ్వ ర్లునాయుడు,గడ్డం కిషోర్‌రెడ్డి ,చల్లా శ్రీనివాసులురెడ్డి, కార్యకర్తలు పాల్గోన్నారు.



## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**సీతారామపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపద్యంతో ఒ వ్యక్తి సీలింగ్ ఫ్యానుకు ఉరివేసుకొనిఆత్మహత్యకు పాలుపడిన ఘటన సీతారామపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీతారామపురం ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపలి ్లగ్రామానికి చెందిన పశువుల చెన్నయ్య (45) వ్యవసాయం పనులు చేస్తుండే వాడు.కొన్ని రోజులుగా ఇంట్లో గొడవలు జరగుతున్నాయని , ఈక్రమ ంలో ఆదివారం రాత్రి మరోసారి కుటుంబంలో గొడవలు జరగడంతో మనస్దాపనకు గురై న చెన్నయ్య తన ఇంట్లో సీలింగ్ ప్యానుకు ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాలుపడ్డాడని ఎస్ఐ తెలిపారు. సమాచారం రావడంతో వెంటనే తన సిబ్బందితో ఘట నాస్దలానికి చేరుకొని వివరాలు స్వీకరించామన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతు డుకి భార్య నలుగురు పిల్లలున్నారు.

## చిన్నారిపై వీధి కుక్కల దాడి



**సీతారామపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సీతారామపురంలోని తురకపాళెం ఉర్దూ పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్నరహామాన్ అనే చిన్నారిపై సోమవారం వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.సీతారామపురంలో వీధికుక్కలు విపరీతంగా పెరిగి చిన్నారులే కాకుండా పెద్దలపైన కూడా దాడి చేస్తు తీవ్రంగా గాయపరుస్తున్నాయని వీటిని అధికారులు నియంత్రించి వీధికుక్కల బారినుండి ప్రజలను కాపాడాలని స్దానికులు కోరుతున్నారు.

## కొండ బిట్రగుంటలో ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

**బిట్రగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబ ంధిత అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు...



## ప్రజలు అసహ్యించుకునేలా వైసీపీ నేతలు మాటలు

**వింజమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై సభ్య సమాజం తలదించుకునే విధంగా వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు మాజీ మంత్రి జోగి రమేష్ ప్రవర్తించారని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేషన మండిపడ్డారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతుంటే వారిపై వైసీపీ నాయకులు, మాజీ మంత్రులు అంబటి రాంబాబు జోగి రమేష్ జుగుప్సాకర దుర్భాషలాడటం దారుణమని ఇలాంటి వారిని ప్రజలు చట్టసభలకు వెళ్లకుండా చూసే బాధ్యత తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు వివరిస్తూ పార్టీ అధినాయకులు స్వర్ణాంధ్రప్రదేశ్ చేసేందుకు కృషి చేస్తుంటే ఇలాంటి వ్యక్తులు రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారాలన్నారు. రాజకీయాలలో హుందాగా ఉండాల్సిన నాయకులు సహనం కోల్పోయి మాట్లాడటం సరికాదన్నారు. ప్రజలకు రాజకీయ నాయకులు ఆదర్శంగా ఉండాల్సిందే కానీ దిగజారి మాట్లాడడం సరికాదన్నారు. అంబటి జోగి మాటలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి రాజకీయాలు చేసే వారి నుండి రాష్ట్రాన్ని రక్షించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఏమిటో రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. వైసీపీ నీచ రాజకీయాలకు పెట్టింది పేరు అన్నారు. వైసీపీ నేతలు చేసిన తప్పులు సమర్ధించుకునే విధంగా మాట్లాడడం వారి మనస్తత్వానికి తెలియజేస్తుందన్నారు. గత కొంత కాలంగా అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసి పెట్టుబడులు రాకుండా చూడాలని కుట్రవైసీపీ పన్నుతుందన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పుకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కలియుగ దైవంశ్రీ వెంకటేశ్వరస్వామి సాక్షిగా 250 కోట్ల రూపాయలు లడ్డు కుంభకోణం జరిగిందని, సుమారు 20 వేల లడ్డును కల్తీ నెయ్యితో చేసి అవినీతికి పాల్పడ్డారన్నారు. భక్తులు మనోభావాలు దెబ్బతీసిన వీరిని ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినప్పటికి వీరికి బుద్ది రాలేదన్నారు. ఇటువంటి వారిని దేవుడు ప్రజలు అసలు క్షమించకూడదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకి వచ్చారన్నారు. ఈ కేసులో ఎలాంటి సంబంధం లేదని విచారణ చేసి తీర్పు ఇచ్చిందన్నారు. అదే విధంగా ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం జరగలేదని మాట్లాడడం ఆయనకు రాజకీయంపై అవగాహన లేనట్టే అన్నారు. ఆయన ఒక వ్యాపారవేత్త అని రాజకీయ నాయకుడు కాదన్నారు. పారిశ్రామిక రంగానికి భూములు కేటాయించడం పట్ల ఆయన మాట్లాడడం అనైతికమన్నారు. రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ భూములను, ప్రోత్సహాలు, ఇవ్వడం, ద్వారా ఉద్యోగం ఉపాధి అవకాశాలు ప్రజలకు కలుగుతాయి అన్నారు. ఉన్నతంగా రాజకీయ విమర్శలు చేయ్యాలే కాని అనవసరపు అబద్దాలు ప్రచారం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొన్నుబోయిన చెంచుల బాబు యాదవ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్సి రమణారెడ్డి, స్థానిక మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, చింతల శ్రీనివాసులు, చంద్ర మధుసూదన్‌రావు, సీహెచ్ బయన్న, మునగాల తిరుమలరెడ్డి, వెంకటాద్రి చేబ్రోలు వసంతరావు, మదనమోహన్‌రెడ్డి, వెంగపు నాయుడు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చేజర్ల మల్లిఖార్జున కప్ప ప్రభాకర్ రాజు, బొజ్జ నరసింహులు, ఇతర ముక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భార్యను హత్య చేసిన భర్త అరెస్టు



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో సంచలనం రేపిన వివాహిత మహిళ హత్య కేసులో నిందితుడైన ఆమె భర్తను బాలాజీ నగర్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు స్థానిక కోటమిట్టకు చెందిన జువ్వలదిన్నె శ్రీ హరి, ఆత్మకూరు మండలం నెల్లూరు పాలెంకు చెందిన చెన్నూరు శ్రీనందినితో కొన్నేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. శ్రీహరి ఆర్య శ్రీనందిని ప్రవర్తన పై అనుమానం పెంచుకున్నాడు. ఆమె కూడా మరొక వ్యక్తితో తిరుగుతుండగా వాళ్ల సందర్భాల్లో గమనించిన శ్రీహరి భార్యను హెచ్చరించాడు. అయినా ఆమెలో ఎటువంటి మార్పు కనపడలేదు. దీంతో విడాకులు తీసుకునేందుకు ఇద్దరు సిద్ధమయ్యారు. శ్రీ నందిని నెల్లూరు పాలెంలో ఉంటున్న తన తల్లి వద్దకు చేరుకుని అక్కడే ఉంటూ బెంగళూరులో ఉద్యోగం రావడంతో అక్కడికి వెళ్లారు. అయినా శ్రీహరి, శ్రీ నందిని ఇద్దరు తరచూ ఫోన్లో మాట్లాడుకుంటూ ఉండేవారు. శ్రీ హరికి తన భార్య మీద అనుమానంతో, తన భార్య బెంగుళూరు నుండి తన తల్లివద్దకు వెళ్లేందుకు నెల్లూరు చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బస్సు దిగగా మాయ మాటలు చెప్పి తన స్కూటీ ఎక్కించుకుని తీసుకువెళ్ళి చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలములో మృతురాలిని కత్తితో గొంతుకోసి, విచక్షణా రహితంగా పొడిచి చంపారు. ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, నెల్లూరు ఏఎస్‌పి దీక్ష పర్యవేక్షణలో బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ సాంబశివరావు తన సిబ్బందితో ముద్దాయిని సోమవారం అరెస్ట్ చేసి విచారించగా నిందితుడు నేరం అంగీకరించాడు. తన భార్యకు మరొక వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని తాను ఎన్నిసార్లు హెచ్చరించిన ఆమెలో మార్పు రాకపోవడంతో ఆమెను హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడు. మృతురాలి తల్లి ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బాలాజీ నగర్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి న్యాయ స్థానంలో హాజరు పరిచారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా చల్లా కౌశిక్ యాదవ్ ఎన్నిక



**వింజమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మ రాజు గ్రామానికి చెందిన చల్లా కౌశిక్ యాదవ్‌ని రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు కౌశిక్ తెలిపారు. గతంలో కౌశిక్ ఏబీవీపీలో రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలోని విద్యార్థి సమస్యల పట్ల అనేక ఉద్యమాలు నిర్వహించారు. వారి పోరాట పటిమి, సంస్థ పట్ల ఉన్న అంకితభావం, సమస్యల పట్ల ఉన్న నిశితమైన పరిశీలన వారి దూర దృష్టి కారణంగా అనేకమైన విద్యార్థి సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేశారు. ఈయన బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక పట్ల బీజేవైఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌశిక్ యాదవ్ మాట్లాడుతూ నాకు బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కొత్త బాధ్యతను పూర్తి అంకితభావంతో నిర్వర్తిస్తూ రాష్ట్రంలో పార్టీ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లేందుకు అచంచలంగా కట్టుబడి ఉంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా చల్ల పదవి పట్ల బొమ్మరాజు వింజమూరులో ఆయన అభిమానులు ఆత్మీయులు సంబరాలు చేసుకున్నారు.

## ఉత్సాహభరితంగా ఐఎంఏసైన్స్ క్విజ్ పోటీలు




**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలిశాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని డాక్టర్ ఏలూరు ఇందిరమ్మ వైజ్ఞానిక ప్రాంగణం నందు సైన్స్ క్విజ్ పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ క్విజ్ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 8, 9, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ కార్యక్రమంలో కావలి ఐఎంఏ గౌరవ సలహాదారులు సైన్స్ క్విజ్ జీవ ప్రధాత డాక్టర్ బెజవాడ రవికుమార్ సైన్స్ క్విజ్ పూర్వపరాలను తీరు తెన్నులను వివరించి విజేతలకు ట్రోఫీలు, నగదు అవార్డులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ మంచి కంటి రామస్వామి, సెక్రటరీ డాక్టర్ బి.ప్రవీణ్ కుమార్, కోశాధికారి డాక్టర్ వెంకటేష్ సైన్స్ క్విజ్ ఆర్గనైజర్ డాక్టర్ శ్రీరామ్ మనోహర్‌బాబు, సైన్స్ క్విజ్ కోఆర్డినేటర్ డాక్టర్ నళిని పద్మ, కన్వీనర్ డాక్టర్ కొల్లి గంగాధర్‌రెడ్డి, పలువురు వైద్యులు పాల్గొని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం డాక్టర్ దమ్ము మాలకొండయ్యను ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా మ్యాథ్స్ టీచర్ మహేష్ తన ప్రాస కవితలతో విద్యార్థులను, సభీకులను అలరించారు. ఈకార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.లుకోదర్,, కరస్పాండెంట్ ఎస్.వెంకయ్య, డైరెక్టర్లు ఎస్.మధసూదన్‌రావు, పి.జానకిరామ్, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న మండల సర్వసభ్య సమావేశం



**వింజమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీన నిర్వహించబడుతుందని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంపీపీ వనిపెంట హైమావతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహిం చబడుతుందన్నారు. కావున సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు అందరూ తమ తమ అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలని ఆయన తెలిపారు. అధ్యక్షుని అనుమతితో ఇతర అంశములపై చర్చించబడతాయని తెలిపారు. కావున అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## తిప్పలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలి



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** బోగోలు మండలం, తిప్పగ్రామంలో యదేచ్చగా సాగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను తక్షణమే అరికట్టాలని దళిత సంఘర్షన సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్డీఓ వంశీక్రిష్ణను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మల్లి మాట్లాడుతూ తిప్ప గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా సుమారు 200ఎకరాల విస్తీర్ణంలో గత కొంతకాలంగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. చారిత్రక నేపథ్యం ఉన్న బోడెన్ దొర పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాటు, చివరకు పోలీస్‌సేటషన్ ప్రహరీగోడను ఆనుకొని కూడా మట్టి త్వకాలు జరపడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ దందా సాగుతోందని అక్రమాలు జరుగుతున్నా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమ గ్రావెల్ తరలించే వ్యకుతలు అధికారులకు కొంతమందికి డబ్బులు ఎరగావేసి, రౌడీలను పెట్టుకొని తవ్వకాలు జరుపుతున్నారని ఇదేమని ప్రశ్నించేందుకు కూడా ప్రజలు భయపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని దీని వెనుక ఉన్న సూత్రదారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్టీసి పొరుగు సేవల సిబ్బందికి యూనిఫామ్ చీరలు పంపిణీ



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసి, కావలి డిపో పారిశుద్ధ్య పొరుగు సేవల సిబ్బందికి ఆర్టీసి జోనల్ ఛైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి సోమవారం ఆప్రాన్లు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సురేష్‌రెడ్డి మాట్లా డుతూ తన జోన్ పరిధిలోని 27 డిపోల పరిధిలోని పారిశుద్ధ్య పొరుగు సేవల సిబ్బంది సంక్షేమం కొంకు కృషి చేశానని తెలిపారు. అందరికి ఉచిత వైద్యం సేవలు, జీవిత భీమా కల్పించామని పేర్కొన్నారు. అసంఘటిత కార్మికులు ప్రయాణీకులకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఉదయగిరి డిపోకు రూ.20లక్షలు, గూడురు డిపోకు రూ.10లక్షలు కేటాయించి రిపేర్ల వంటి సివిల్ పనులు ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని కావలి బస్టాండ్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్బంగా పారిశుద్ధ్య పొరుగు సేవల సిబ్బంది సురేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి.ఆదినారాయణ, అసిస్టెంట్ మేనేజర్ ఎం.కల్పన ట్రాఫిక్, మెకానికల్ సూపర్‌వైజర్లు ఎం.రామక్రిష్ణ, డి.రవిప్రకాస్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



**చేజర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేజర్ల బిసి,ఎస్‌టి కాలనీలో సిమెంట్‌రోడ్డు పనులను టిడిపి మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ తెలుగుదేశం పార్టీ నాయకులు రావి లక్ష్మీనర్సా రెడ్డి ,బూదల్ల వీరరాఘవరెడ్డి, కూటమి నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 18 లక్షల సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. అందులో భాగంగా బిసి ఎస్‌సి కాలనీలలో 18 లక్షలతో సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభి ంచడం జరిగిందన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటి ంచి త్వరితగతిన పూర్తి చేయడం జరిగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండలాద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు రావి ప్రసాద్‌రెడ్డి, అరవ గోపిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## మాదాసు దంపతుల చే విద్యార్దులకు అల్పాహారం



**కలువాయి పిబ్రవరి 2 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్దులకు సోమవారం మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాదరం నళినమ్మ దంపతుల ఆద్వర్యంలో అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.గత 15 సంవత్సరాల నుండి పదోతరగతి విద్యార్దులకు పరీక్షల సమయంలో సంసిద్దమౌతున్న తరుణంలో వంద రోజులు పాటు సాయింత్రం విద్యార్దులకు అల్పాహారం ఏర్పాటు చేయడం విదితమేఈ సందర్బంగా విద్యార్దుల తల్లిదండ్రులు గ్రామస్తులు మాదసు దంపతులు గ్రామానికి అందిస్తున్న సేవలను అభినదించారు.

## అటవీ శాఖ ఆద్వర్యంలో వ్యాసరచన పోటీలు

**కలువాయి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కలువాయిలోని బివిఎన్ఆర్ హెస్కూల్ నందు సోమవారం ప్రపంచ చిత్తడి భూముల దినోత్సవ సందర్బంగా అటవీ శాఖ ఆద్వర్యంలో విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహి ంచారు. ఈకార్యక్రమంలో పాల్గోన్న 8.9. తరగతుల విద్యార్దులకు ప్రదమ, ద్వితీయ,తృతీయ సాదించిన చిన్నారులకు పారెస్టు రేంజి ఆఫీసర్ జనార్దన్ సిబ్బంది బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు,లక్ష్మీనారాయణ,ఇంచార్జి హెచ్ఎం సిహెచ్ మల్లికార్జునరెడ్డి,జి పెంచల పుల్లయ్య,బియ్యపు శ్రీనివాసులు, తదితరులు పాల్గోన్నారు.



## మోడీ మార్క్- అంతర్జాతీయ స్థాయి బడ్జెట్



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 2, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో నరేంద్ర మోడీ మార్కు కొట్టొచ్చినట్లు కనిపించిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని అమరావతి నిర్మాణానికి వేలాది కోట్ల రూపాయలు కేటాయించడం అలాగే రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు నిధులు కేటాయించడం, అన్ని నగర పాలక సంస్థలకు, మున్సిపాలిటీలకు వాటి అభివృద్ధికి గణనీయంగా నిధులను కేటాయించడం జరిగిందన్నారు. లింకు రోడ్డు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి పరిచేందుకు నిధులను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో రాష్ట్రానికి సంబంధించిన అనేక పెండింగ్ ప్రాజెక్టులతో పాటు కొత్త ప్రాజెక్టులకు విరివిగా కేటాయింపులు చేయడం జరిగిందని ఇది చాలా శుభ పరిణామం అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 53 లక్షల 47 వేల 315 కోట్ల రూపాయలతో ప్రపంచ స్థాయి బడ్జెట్‌ను రూపొందించారన్నారు. ఇది సుమారు ఐదు ట్రిలియన్ డాలర్స్ తో సమానమని, ఇది పూర్తిగా ఆత్మ నిర్భర్ భారతాన్ని పరిగణలోకి తీసుకొని రూపొందించిన బడ్జెట్ అన్నారు. స్వదేశీ వస్తువుల రూపకల్పన, పెట్టుబడుల మీద అధికంగా కేంద్రీకృతం చేసిన బడ్జెట్‌లోని గుండుసూది నుంచి విమానం వరకు భారత్‌లోనే తయారు చేయాలన్న సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్రానికి పోలవరానికి నిధులు రూ.3,320 కోట్లతో రాష్ట్ర రాజధాని అమరావతికి నిధులు రూ.1,561 కోట్లతో సెమీ కండక్టర్ 2.0 ప్రమాణాలతో తయారీకి 40 వేల కోట్లతో రక్షణ రంగానికి 15 శాతం అదనపు నిధులతో 1,75,730 కోట్ల రూపాయలతో కొత్త పన్నుల భారం ప్రజల మీద వేయకుండా 2,047 వరకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ డేటా సెంటర్‌లకు జీరో టాక్స్‌తో డేటా సెంటర్లను దేశంలో , రాష్ట్రంలోఅధికంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. దేశంలోనే నూతన పారిశ్రామిక విప్లవానికి నాంది పలికి పారిశ్రామిక కారిడాల ఏర్పాటు విద్య, వృత్తి నైపుణ్యాల కొరకు ఐదు నూతన యూనివర్సిటీలు అలాగే మెడికల్ హబ్ ఏర్పాటు, నూతనంగా బయోపార్కుల నిర్మాణం వ్యవసాయ రంగంలో కొబ్బరి, కోకో అధిక ప్రోత్సాహం, విస్తృత స్థాయిలో మొక్కలు పంపిణీ, తీర ప్రాంతానికి సదవకాశమన్నారు. అలాగే మత్స్యకారులకు ప్రోత్సాహం ఇస్తూ ప్రాసెసింగ్ ప్లాంట్ల ద్వారా నాణ్యమైన మత్స్య ఎగుమతులకు కావాల్సి న బోట్లు, పరికరాలు దేశంలోనే తయారు చేస్తారన్నారు. జిల్లాకు ఒక మహిళా హాస్టల్ ఏర్పడనుందన్నారు. దేశంలో ఏడు రాష్ట్రంలో మూడు నూతన బుల్లెట్ రైలు కారిడార్లు ఏర్పడతాయన్నారు. అలాగే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతీయ రహదారుల విస్తరణ పెద్ద పెద్ద వంతెనల ఆధునీకరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తారన్నారు. రోడ్లు, రైలు మార్గాలు, విమాన మార్గాలు తక్షణమే అభివృద్ధి చేస్తారని 17 రకాల క్యాన్సర్ ఔషధాలు, అరుదైన చికిత్సలకు ధరలు తగ్గించారని వెల్లడించారు. విమాన తయారీ రంగానికి ఉపయోగపడే ఇంజన్లు విడిభాగాలను, అణు విద్యుత్ తయారీకి ఉపయోగపడే పరికరాలు, ఖనిజాల వెలికితీతకు ఉపయోగపడే భారీ యంత్రాలు, పరికరాలు, తోలు వస్తువులు తయారీకి అడుగులు పడ్డాయని వివరించారు. విదేశీ విద్యను ప్రోత్సహించే దిశగా బడ్జెట్ అంచనాలను రూపొందించారన్నారు. దేశ భద్రతకు కావాల్సి న విమానాల తయారీకి, డ్రోన్లు తయారీకి, మిస్సైల్స్ తయారీకి అధికంగా ఈ బడ్జెట్లో కేటాయింపులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్ కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్సీ పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి ఎం.రత్నం నాయుడు, బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జి లెక్కల రాజశేఖర్‌రెడ్డి, ఇతర అనుబంధ సంఘాలు వివిధ మోర్చాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుత్తా అశోక్ నాయుడు



**నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నెల్లూరు నగరంలోని కిసాన్ నగర్‌కు చెందిన గుత్తా అశోక్ నాయుడుని నియమిస్తూ భారతీయ జనతా పార్టీ నియామక పత్రాన్ని సోమవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో గుత్తా అశోక్ నాయుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌కి, నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శిపారెడ్డి, వంశీధర్‌రెడ్డిలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బీజేపీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి వివిధ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తానన్నాడు. రాష్ట్ర నలుమూలల విస్తృతంగా పర్యటించి యువతను పార్టీ వైపు ఆకర్షితులను చేసి, నూతన చేర్పుల ద్వారా నాయకత్వాన్ని పెంచేందుకు నా శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం



**నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు ఆశించిన మేర కేటాయింపులు చేయకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఓ ప్రకటన విడుదల చేశారు. 51 లక్షల కోట్ల బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు కేవలం 200 కోట్లు కేటాయించడం, చేనేత కుటుంబాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. పెరిగిన ధరలతో నేతన్నల కుటుంబాలు చితికిపోతున్నాయని వాపోయారు. రసాయనాలు, రంగులు, పట్టు, నూలు, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో అనేక కుటుంబాలు నష్టాల పాలవుతున్నాయని వెల్లడించారు. బడ్జెట్లో కనీసం పది వేల కోట్లయినా కేటాయించాల్సి ఉండగా, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి 200 కోట్లు మాత్రమే కేటాయించడంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని తెలియజేశారు. పరిశ్రమని కాపాడాల్సి న కేంద్ర ప్రభుత్వం కేటాయింపుల పట్ల అనుసరిస్తున్న వైఖరి ఏ మాత్రం సరికాదని ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి తరపున ఖండిస్తున్నామన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్యశాల జిల్లాకు గర్వకారణం



**నెల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త – వైద్యం :** క్యాన్సర్ వైద్య రంగంలో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న క్రమంలో నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యశాల 25 వసంతాలు పూర్తి చేసుకుందని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వాకాటి విజయ కుమార్‌రెడ్డి తెలిపారు. నెల్లూరులోని పొదలకూరు రోడ్డులో ఉన్న క్యాన్సర్ వైద్యశాలలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. క్యాన్సర్ వైద్య రంగంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీన నెల్లూరు క్యాన్సర్ వైద్యశాల ప్రాంగణంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2001లో ప్రముఖ దాత సమాజ సేవకులు స్వర్గీయ జక్కా శ్రీనివాసులు రెడ్డి స్థాపించిన ఈ సంస్థ తొలుత క్యాన్సర్ నిర్ధారణ కేంద్రంగా ప్రారంభించడం జరిగిందన్నారు. గత 25 ఏళ్లలో నిర్వహణ కమిటీ సభ్యులు, వైద్య నిపుణులు, సిబ సిబ్బంది అనేది మంది దాతల సహకారంతో పూర్తి స్థాయి క్యాన్సర్ వైద్య కేంద్రంగా రూపుదిద్దుకోవడం జరిగిందని వివరించారు. అలాంటి వైద్యశాలలో కాలక్రమంలో ఆధునిక భవనాలు, అత్యాధునిక వైద్య పరికరాలు రోగులకు అవసరమైన మెరుగైన సౌకర్యాలు కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ స్థాయిలో ఆసుపత్రిని అభివృద్ధి చేసిన కారణంగా రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా నాణ్యమైన క్యాన్సర్ వైద్య సేవలను ఇక్కడ పొందుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించేందుకు జిల్లా శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నేడు ఈ వైద్యశాలలో అన్ని వర్గాల ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను వైద్యులు, సిబ్బంది, కమిటీ సభ్యులు అంతా కలిసి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ సి.జనార్ధన్‌రాజు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, సీఎంఓ డాక్టర్ టి.లక్ష్మీ, డాక్టర్ జి.ఉషశ్రీ, క్యాన్సర్ వైద్యశాల కోఆర్డినేటర్ యలమూరి రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**వింజమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర వాహన వైద్య శిబిరాన్ని నల్లగొండ గ్రామంలో నిర్వహి ంచారు. వీపీఆర్ ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ నేత్ర ఫ్రోగ్రాం అధికారి ఎన్.శంకర్ పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి సుమారు 260 మంది నేత్ర వ్యాధులు ఉన్న వారు హాజరయ్యారు. వారికి అధునాతన పరికరం ద్వారా పరీక్షలు జరిపి అవసరమైన కళ్ళజోళ్ళను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ వనిపెంట హైమావతి మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం అని పేదరికంతో ఉందని ఉద్దేశంతో ఈ ప్రాంతం వాసులు కంటి సమస్యలతో సతమతమవుతున్నారని గ్రహించి ఈ ప్రాంత వాసులకి కంటి వెలుగును ప్రసాదించాలని ఉద్దేశంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేదల సేవయే లక్ష్యంగా నేత్ర వాహనాన్ని సమకూర్చి ఉచితంగా కంటి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల పేద ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, కే.శ్రీనివాసులు నాయుడు, తిరుపతి ఆచారి, కోడూరి నాగిరెడ్డి, దిద్దిగుంట శ్రీనివాసులురెడ్డి, గాలి రామ్మోహన్ నాయుడు, అన్నపురెడ్డి తిరుపాల్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## టిడిపినేత పెంచలయ్య సొంత నిధులతో కుళాయి ఏర్పాటు

**సంగం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలోని ఎస్టీకాలనీ అంగన్‌వాడీ స్కూల్‌లో త్రాగునీటి సమస్యకు ఎట్టికేలకు పరిష్కారం లభించింది. చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సంగం మండలం తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య తన సొంత నిధులతో స్కూల్ ప్రాంగణంలో కుళాయి ట్రాప్ ఏర్పాటు చేయించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు త్రాగునీరు,చేతులు కడుక్కోవడం వంటి మౌలిక అవసరాల కోసం ఇబ్బంది పడుతుండగా పెంచలయ్య తీసుకున్న పెంచలయ్య తీసుకున్న వ్యక్తి గత చొరవతో చిన్నపిల్లకలు స్వచ్ఛమైన త్రాగునీరు, అందుబాటులోకి వచ్చింది. పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సోమశిల ప్రాజెక్టు చైర్మన్‌ను కలిసిన ఏపీఎన్జీవోస్ నాయకులు

**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఏపీఎన్జీవో అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి గాదిరాజు రామ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరిని ఏపీ ఎన్జీవోస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఏపీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్‌ను అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్కాకుల పెంచలయ్య, ఏపీ ఎన్జీవో సిటీ యూనియన్ కార్యదర్శి ఏవి కృష్ణ కుమార్, సిటీ జాయింట్ సెక్రెటరీ ఏం చెంచయ్య, బి రాధాకృష్ణ, గొలగమూడి రమేష్ బాబు, జి మధుసూదన్, పి సతీష్, ఇరిగేషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## కోడూరు పరిధిలో స్పర్శ కార్యక్రమం

**– విద్యార్థులకు కుష్టు వ్యాధిపై విస్తృత అవగాహన**

**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మహాలక్ష్మీపురంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో స్పర్శ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కుష్టు వ్యాధిపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి (లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ) ఖాదర్ వలీ మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం స్పర్శ కార్యక్రమం లక్ష్యం, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రారంభమై నిర్దిష్ట కాలవ్యవధి వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులతో స్పర్శ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తూ, చర్మంపై స్పర్శ లేకుండా కనిపించే రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు చర్మం, చెవులు, వీపు, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు పూర్తిగా మూసుకోలేకపోవడం, ముక్కు దిబ్బడ ముక్కులోనుంచి రక్తస్రావం, చేతులు కాళ్లలో తిమ్మిర్లు, పాదాల వాపు, అరచేతులు – అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, వేడి – చల్లని వస్తువులను గుర్తించలేకపోవడం, చెప్పులు జారిపోవడం, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, తెలియకుండానే చేతులు కాళ్లలో బొబ్బలు రావడం, వేళ్ల వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలను వివరించారు. చివరగా కలెక్టర్ సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ సురేంద్రబాబు, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి కీర్తి ప్రియ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపిస్ట్ నరసింహులు, గురుకులం ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ, కమ్యూనిటీ హెల్త్ అధికారి రమేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉమర్, పర్యవేక్షకులు సతీష్, ఆరోగ్య కార్యకర్తలు బెంజిమెన్, రాజు, సుజాత, ఆశా కార్యకర్త విజయమ్మతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పైనం శేషమ్మ మృతి పట్ల ఘన నివాళి

**– కుటుంబాన్ని పరామర్శించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**

**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని చింతోపు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పైనం శేషమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్రతో పాటు, అన్న సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అన్న మాకంటూ రమణారెడ్డితో కలిసి శేషమ్మ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా శేషమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను ఓదార్చి ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. శేషమ్మ పార్టీ పటిష్ఠత కోసం, ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేసిన నిబద్ధ కార్యకర్తగా గుర్తింపు పొందారని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి పనిచేసిన శేషమ్మ సేవలు మరువలేనివని పేర్కొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి, తెలుగుదేశం పార్టీ తరఫున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శేషమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శేషమ్మ కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.



## 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**కోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలను జిల్లా సిపిఐ కార్యదర్శి ప్రభాకర్ కోరారు. ఆయన సోమవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. అంగన్‌వాడీ, ఆశా, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రవాణారంగం, హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఉంచాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లతో ఈ నెల 12న చేపట్టనున్న సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రకృతి పంటలు తినడం ఆరోగ్యానికి శ్రేష్టకరం: స్ఫూర్తి

**కొడవలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయల అమ్మకాల కొరకు స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ పురుగుమందులతో పండించిన పంటల కంటే పకృతి వ్యవసాయంతో పండిన కూరగాయలు తినడం వలన ఆరోగ్యానికి మంచిదని ఆమె అన్నారు. అనంతరం డిపిఎం కె. కన్నయ్య మాట్లాడుతూ ప్రతి సోమవారం రైతుల వద్ద నుండి వినియోగదారులకు అమ్మకాలు చేయడం జరుగుతుందన్నారు. పకృతితో పండిన పంటలు షుగర్, బిపి, ఇతర వ్యాధులకు సంబంధించి నివారణకు ఎంతో ఉపయోగమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి,ఏఎస్ఓ గాయత్రి, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, ఎం ఏ ఓ విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగభూషణమ్మ, ఏపీఎం కృష్ణవేణి, రీజనల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవీంద్ర ప్రసాద్ , వై.పి తేజశ్వర్ రెడ్డి, ఎంటి శ్రీకాంత్, పకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ జి.కవితరాణి ఐసిఆర్పిలు పి. అనూష, ఖసింబి, రాంప్రసాద్, కాళిదేవకుమార్, అర్చన, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



## జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలి

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావడమే కాకుండా మార్చి నెలాఖరులోగా పూర్తిస్థాయిలో లక్ష్యాలు సాధించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయభాస్కర్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు , కోవూరులో జరిగిన జలజీవన్ మిషన్ పనులను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు నూరుశాతం పనులు పూర్తి కావాలన్నారు. అదేవిధంగా కోవూరు పంచాయతీ పరిధిలో ప్రస్తుతం ఆగిపోయి ఉన్న జలజీవన్ మిషన్ పనులు పరిశీలించి పనులు పొందిన కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పడుగుపాడు కోవూరులో నిర్మించిన రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశీలించి పడుగుపాడులో మరమ్మతులు చేసిన ట్యాంక్‌ను నిశిత పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఈ శ్రీనివాస్, ఏఈ జగదీష్‌లు ఉన్నారు.



## మా గ్రామ భూములను అటవీశాఖకు ఇవ్వొద్దు

**రాపూరు,ఫిబ్రవరి02ప్రభాతవార్త :** తమ గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమని అటవీశాఖకు ఇవ్వవద్దంటూ పంగిలి గ్రామానికి చెందిన మదిరా వెంకటేశ్వర్లు, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు ఖాజామొద్దిన్‌తో కలిసి సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో డిప్యూటీ తహశిల్దార్ అశోక్‌కు వినతి పత్రం సమర్పించారు. తమ గ్రామానికి చెందిన 2500 ఎకరాల భూమిని ఇప్పటికే అటవీశాఖకు ఇచ్చి వున్నారని, తమ గ్రామంలో పేదలకు భూములు లేక అల్లాడుతున్నారని, దీనిపై సమీక్షించి తమ గ్రామానికి చెందిన సర్వే నెం. 1లోని భూములను అటవీశాఖకు ఇవ్వ వద్దని అ ఫిర్యాదులో కోరారు.



## ప్రభుత్వం ఇచ్చిన మా ఇంటి స్థలాలను కాపాడండి

**రాపూరు,ఫిబ్రవరి02ప్రభాతవార్త :** గతంలో సుమారు 20 సంవత్సరాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాపూరులోని భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను కాపాడాలని సోమవారం పలువురు భవన నిర్మాణ కార్మికులు సోమవారం టిడిపి రాపూరు పట్టణ అధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు ఆధ్వర్యంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. కలువాయి మండలంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంకు వెలుతున్న ఎమ్మెల్యే రామకృష్ణను రాపూరులో ఆపిన కార్మికులు ఆయనతో మాట్లాడుతూ మద్దెలమడుగు సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో తమకు ఇచ్చిన స్థలాలను కొంత మంది కబ్జా దారులు అక్రమిస్తున్నారని దీనిపై విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే దినిపై విచారణ నిర్వహించి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



## జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటాం జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

**బిట్రగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** జర్నలిస్టు కుటుంబాలకు టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర చెప్పారు. మండల కేంద్రమైన బోగో లులో సోమవారం ఇటీవల గుండెపోటుతో ఆకస్మి కంగా మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు శ్రీరా మగిరి శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆయన పరా మర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న బోగోలు మం డల పాత్రికేయులు తమకు అండగా ఉంటారని వారి సేవలు ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. మృతి చెందిన శ్రీనివాసులు కుటుంబానికి తాము అండగా ఉంటామని చెప్పారు. శ్రీనివాసులు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ ఎం నాగేశ్వరరావు,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సుధీర్ బాబు పార్టీ నేతలు పాల్గొన్నారు .



## ఆర్‌డిఒ సహకారంతో సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు ఇన్వర్టర్లు పంపిణీ

**ఆత్మకూరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అయిన కళాశాలల బాలుర, ప్రీమెట్రిక్ బాలుర, బాలికల హాస్టల్స్‌కు మొత్తం మూడు హాస్టల్స్‌కు మూడు నూతన ఇన్వర్టర్లను ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని సోమవారం పంపిణీ చేశారు. మర్రిపాడు మండలానికి చెందిన దాత సహకారంతో ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని హాస్టల్స్‌లో జరిగిన ఒక కార్యక్రమం ద్వారా ఇన్వర్టర్లను అందించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రస్తుతం వసతిగృహాల్లో విద్యుత్ సమస్యతో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నివారించే క్రమంలో పి4 పథకం ద్వారా చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లి గ్రామానికి చెందిన నర్సింహారావు సహకారంతో ఈ ఇన్వర్టర్లు అందించామన్నారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బ్రహ్మానందాచారి, మూడు హాస్టల్స్‌కు చెందిన వసతిగృహ సంక్షేమాధికారులు పద్మనాభరెడ్డి, స్పందన, ఖాదరునీసా, హాస్టల్‌స సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్‌డిఒ బి.పావనిని సిబ్బంది, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



## పిడబ్ల్యుఐ కార్యాలయం ఎదుట నిరసన

**బిట్రగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** అఖిల భారత కార్మికుల డిమాండ్ డే భాగంగా మంగళవారం బిట్రగుంట లోని పిడబ్ల్యూఐ ఆఫీస్ దగ్గర రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యమైన డిమాండ్స్ 2026 జనవరి 1 నుండి నుంచి 8 వ వేతన సవరణ కమిషన్ సిపార్సులు అమలు చేయాలని, ,సేఫ్టీ కేటగిరి ఉద్యోగుల రిస్క్ అలవెన్స్ పెంచాలి, .రన్నింగ్ అలవెన్స్ 2024 జనవరి ఒకటి నుంచి పెరిగిన కరువు భత్యం కి అనుగుణంగా పెంచాలి అని డిమాండ్ చేశారు .ఇంకా ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వాలని. .ట్రాక్ మెన్ కు 4200/ గ్రేడ్ పే కావాలని .పాయింట్స్ మెన్ కి నాలుగు గ్రేడ్ పే లు ఇవ్వాలని,రైల్వే ఎంప్లాయిస్ తల్లిదండ్రులకు ప్రైవేలేజ్ పాస్ మరియు హాస్పిటల్ సౌకర్యం కలిపించాలని. .పెరిగిన సర్వీస్ లు మరియు లైన్ లకు అనుగుణంగా స్టాఫ్ ని పెంచి ఎంప్లాయిస్ పై వత్తిడి తగ్గించాలని. .ట్రాక్ మెయింటర్ లోకో పైలోట్,ట్రైన్ మేనేజర్ మహిళా ఉద్యోగులు కు డిపార్ట్మెంట్ మార్పు చేయాలని. .డిపార్ట్మెంట్ కోటా పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బ్రాంచ్ చైర్మన్ శేఖర్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ సురేష్ బాబు మరియు ఆఫీస్ బేరర్స్ మధు, రఘు, మైఖేల్, నవీన్, నరసయ్య,, మెంబెర్స్ పాల్గొన్నారు.



## బడ్జెట్ సమావేశాల్లో సోమశిల హైలెవల్ కెనాల్‌కు నిధులు కేటాయించాలి

**మర్రిపాడు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** బడ్జెట్ సమావేశాల్లో సోమశిల హైలెవల్ కెనాల్‌కు నిధులు కేటాయించాలని,ఫిబ్రవరి 3న మర్రిపాడు సెంటర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మధ్యాహ్నం 3గంటలకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు మూలి వెంగయ్య తెలిపారు. ఈసమావేశానికి అఖిలపక్షంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు , రైతులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 2026లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో సోమశిల ప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ కు అవసరమైన నిధులు కేటాయించాలని కోరేందుకు చేపట్టబోయే కార్యక్రమాలను రూపొందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని మూలి వెంగయ్య కోరారు.

## ప్రజా సమస్యలపై వీఆర్వోలు దృష్టి సారించాలి: తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి

**కొడవలూరు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** సోమవారం తహశీల్దారు కార్యాలయంలో జరిగిన ప్రజల సమస్యల ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో మండల ప్రజలు సమస్యలపై అర్జీలను కె. స్ఫూర్తి రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాల కొరకు రెండు అర్జీలు, భూమి సర్వే చేయుటకు 1 అర్జీ రావడం జరిగింది.వాటిని మండల సర్వేయర్,గ్రామ వీఆర్వో కు తెలియపరచి పరిష్కరిస్తామని అన్నారు.అలాగే గ్రామాలలో రెవెన్యూ సమస్యలు ఉంటే వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకోవాలని వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఆర్ఐ హైమావతి, ఏపీఎం కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగభూషణమ్మ, వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి పాల్గొన్నారు.



## స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు కోవూరు మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న స్వచ్ఛ రథంను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛ రథంకు తమ ఇంట్లో ఉన్న పొడి చెత్త ప్లాస్టిక్ వస్తువులు, ఐరన్ గాజు సీసాలు మొదలైనవి తెచ్చి ఇచ్చి వాటికి సరిపడా వంట సరుకులు, షాంపులు, సబ్బులు తీసుకోవాలన్నారు. వీటి వలన పరిసరాలు పరిశుభ్రం అవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు.



## పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక ప్రారంభం

నెల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త –వైద్యం ప్రతి నెల మొదటి బుధవారం విద్యుత్ భవన్‌లో నిర్వహణ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (APSPDCL) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివశంకర్ లోతేటి, ఐఎఎస్ సూచనల మేరకు, జిల్లాలో పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కే. రాఘవేంద్రం తెలిపారు.పారిశ్రామిక వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక" పేరుతో కార్యక్రమంఈ కార్యక్ర "మానికి పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక.. అనే పేరు పెట్టినట్లు ఆయన వివరించారు. ఈ వేదిక ద్వారా పారిశ్రామిక వినియోగదారుల విద్యుత్ సం బంధిత సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.విద్యుత్ భవన్‌లో ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకుఈ కార్యక్రమం ప్రతి నెల ..మొదటి బుధవారం రోజున విద్యుత్ భవ న్‌లో ఉదయం 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు.. నిర్వహించబడుతుందని ఎస్.ఈ. తెలి యజేశారు.పారిశ్రామిక వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిఈ వేదిక పారిశ్రామిక విని యోగదారులకు ఒక చక్కని అవకాశమని, తమ సమస్యలు, సందేహాలను నేరుగా తెలియజేసి పరిష్కారం పొందవచ్చని ఎస్.ఈ. పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పారిశ్రామిక వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## కోవూరు పశు సంవర్ధక శాఖ డివిజన్‌లో శిబిరాలు విజయవంతం

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలో జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు నిర్వహించిన పశు వైద్య శిబిరాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యాయని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మొత్తం సబ్ డివిజన్‌లో 48 పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ షబానా, డాక్టర్ సుష్మల సహకారంతో పశు సంవర్ధక శాఖ సహాయకులు ఈ శిబిరాల్లో పాల్గొని పాడి రైతులకు పలు సూచనలు అందజేశారన్నారు. మొత్తం 60 గర్భకోశ వ్యాధులకు సంబంధించి పశువులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 90 గేదెలకు కృత్రిమ గర్భోత్పత్తి, 4975 పశువులకు సూది పరీక్షలు, 1900 పశువులకు నులిపురుగు మందులు అందజేయడం, 765 దూడల్లో నులిపురుగుల ద్రావణం అందించడం, 3264 గొర్రెలు, మేకల్లో బొబ్బర్లు వ్యాధి టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 7845 కోళ్లకు, కుక్కర్ వ్యాధి నివారణకు గానూ టీకాలు వేయడం జరిగిం దన్నారు. ఈ శిబిరాలను రెండు మండలాల్లో పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కున్నార న్నారు.



## జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం నలుగురికి తీవ్ర గాయాలు

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం నందలగుంట సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సున్నపుబట్టి నుంచి ఎక్స్ఎల్ మోటార్ సైకిల్‌లో భార్యాభర్తలు ఇరువురు ఇనమడుగులోని బంధువుల ఇంటికి వస్తుండగా అదే సమయంలో అదే మార్గంలో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వస్తూ ఎక్స్ఎల్ ను తీవ్రంగా ఢీకొట్టారు. ఈ సంఘటనలో రెండు మోటార్ సైకిళ్ల వారు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన తలపల శీనమ్మ, తలపల రాజాలను 108 వాహనంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో పల్సర్ బైక్‌పై ప్రయాణిస్తున్న కె. నాగరాజు గాయపడడంతో అదే సమయంలో ఆటో ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి కోవూరు పోలీసులు చేరుకుని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాలరావు తెలిపారు.



## 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 12వ తేదిన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలనే ధ్యేయంతో కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను యాజమానులకు అనుకూలంగా అమలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. 10 గంటల పనిదినాన్ని రద్దు చేసి 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇనమడుగు సెంటర్ వరకు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీలో సీపీఎం నగర కార్యదర్శి కె. శ్రీనివాసు, యూనియన్ కార్యదర్శి వెంకటరత్నం, వేణు, లక్ష్మయ్య, శంకరయ్య, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.




## నేడు మోడేగుంటలో గ్రామసభ

**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెలలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ బషీర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి కోవూరు ఇన్‌చార్జి తహసీల్దార్ మురళి హాజరవుతారన్నారు. గ్రామ ప్రజలు, రైతులు రెవెన్యూ సమస్యలు ఉంటే వాటిని అర్జీ రూపంలో తీసుకువస్తే వాటిని పరిశీలించి తగు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 3 నెలలుగా పాఠశాలకు రాని ఉపాధ్యాయులు పాఠశాలకు తాళం వేసిన ఎస్.యమ్.సీ చైర్మన్

**గుండవోలు(రాపూరు),ఫిబ్రవరి02ప్రభాతవార్త :** మండలంలోని పాత గుండవోలు గ్రామంలో వున్న బిసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గత 3 నెలలుగా ఉపాధ్యాయులు రాకపోవడంతో 26 మంది విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడ కూర్చోని వస్తున్నారు. దీంతో ఆ పాఠశాల విద్యా కమిటి ఛైర్మన్ దుగ్గినేటి కావేరి విద్యార్థుల తల్లితండ్రులతో కలసి సోమవారం పాఠశాలకు వచ్చి పాఠశాలకు తాళం వేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో సుమారు 30 మంది గిరిజన విద్యార్థులు ఇక్కడికి ప్రతి నిత్యం కొత్త గుండవోలు గ్రామం నుండి చదువుకునేందుకు ఆటోలో ఇక్కడికి వస్తుంటారు. అయితే గత 3 నెలలుగా ఈ పాఠశాలకు ఉపాధ్యాయుడు లేడన్నారు. ఈ విషయాన్ని ఎన్ని పర్యాయాలు మండల విద్యాశాఖాధికారులకు విన్నవించుకున్నా పలితం లేదన్నారు. తాము చెప్పిన రోజు మాత్రం ఎవరో ఒక సిఆర్‌పిని పంపుతారని ఆయన ఒక రోజు వస్తాడని మరలా మరుసటి రోజు రాడన్నారు. దీంతో నిరుపేదలమైన తమ గిరిజన బిడ్డలకు విద్యలేక భాదప డుతున్నట్లు చెప్పారు. కనీసం పాఠశాలకు ఉపాధ్యాయుడు లేని విషయం తెలిసినా మండల విద్యా శాఖా ధికారుల నుండి ఎటువంటి స్పందన లేదన్నారు. కనీసం 3 నెలల్లో ఒక్కసారి కూడా ఈ పాఠశాలకు వచ్చి ఇక్కడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పడుతున్న భాదలు చూసిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువనాయకుడు నారా లోకేస్ మాత్రం ఏ విద్యార్థికి చదువు అందకుండా వుండేందుకు లేదు అని చెపుతున్నప్పటికి రాపూరు మండలంలో మాత్రం నారా లోకేస్, ముఖ్యమంత్రి నారా లోకేస్ అశయాలకు తిలోదకాలు ఇస్తున్నారని ఆరోపించారు. అసలు మండలంలో ఇద్దరు యంఇఒలు వున్నా పాఠశాలకు ఉపాధ్యాయుడు లేకుంటే వారు మండలంలో విద్యాశాఖాపై ఎ మాత్రం పర్యవేక్షణ జరుపుతున్నారో అర్ధమైతుందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్న తాధికారులు స్పందించి 28 గిరిజన విద్యార్థులకు వెంటనే ఉపాధ్యాయుని నియమించాలని లేని పక్షంలో తమ చిన్నారులకు టీసిలు ఇచ్చి వేస్తే తాము ఎక్కడో ఒక దగ్గర తమ పిల్లలను చదివించుకుంటామని చెపుతున్నారు. పాఠశాలకు ఉపాధ్యాయులు లేని విషయాన్ని, మండలంలో ఇద్దరు యంఇఒల పనితీరుపై రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేస్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.



## భూమిలో తప్పిదాలు ఉంటే సరి చేసుకోండి తహశీల్దార్

**విడవలూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో శాశ్వత పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందజేయాలని ఆదేశాల ఉన్నప్పటికీ త్వరలోనే విడవలూరులో గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామంలో రైతులకు భూమి, విస్తరణం, తప్పిదాలు సమస్యలు ఉంటే ఈనెల 15వ తేదీ వరకు గ్రామ సచివాలయంలో విఆర్వో దుర్గ ప్రసాద్ కు భూమికి సంబంధించిన పత్రాలను అందజేసి తప్పిదాలను సరి చేసుకుని పట్టాదారు పాస్ పుస్తకం పొందాలని తహశీల్దార్ కోరారు



## గిరిజనుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మొగిలి కల్లయ్య

కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : అమరావతిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గిరిజనుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా గిరిజన శాఖ, శిశుసంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎస్‌టిట్రైకర్ కార్పోరేషన్ ఛైర్మెన్ బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు దారు నాయక్‌లు పాల్గొన్న కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య పాల్గొని నెల్లూరు జిల్లా గిరిజన సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేసి సమస్యల గురించి వివరించడం జరిగింది.



## దోమల నివారణకు యాంటీ లార్వాస్పెషల్ డ్రైవ్

కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘం 28సచివాలయముల పరిధిలోని 40వార్డులతో 100మైక్రో ప్యాకెట్లు సోమవారం మద్యాహ్నం దోమల నివారణ కొరకు యాంటి లార్వా స్పెషల్ డ్రైవ్‌ను మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.



# కేంద్ర బడ్జెట్ చారిత్రాత్మక బడ్జెట్

# ఆంధ్రరాష్ట్రానికి పెద్దపీట

### ఆంధ్రప్రదేశ్‌కి పెద్ద పీట : బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు



కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారా మన్ ప్రవేశపె ట్టిన బడ్జెట్ అద్భుతంగాఉంది. ఆంధ్ర రాష్ట్రానికి ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. పోలంవరకు పెద్దఎత్తుననిదులకేటాయింపు,అమరావతికి నిధు లుకేటాయింపు ఇవ్వడం అద్భుతమని అన్నా రు.ఈబడ్జెట్ ద్వారా రాష్ట్రానికి గణనీయమైన ప్రయోజనాలు దక్కుతాయని అన్నారు.

### అన్ని వర్గాలకు ఆశాజనకం : ఇనుగూరు బాలయ్య సీనియర్ బిజెపినాయకులు



కేంద్ర బడ్జెట్ అన్ని వర్గా లకు ఆశాజనకంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల కు ప్రాధాన్యతనిస్తు సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతుం దనిఅన్నారు.2047 లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఆర్థిక శాఖా మంత్రినిర్మ లా సీతారామన్ ఈ బడ్జెట్ రూపొందించారని ఇది అద్భుతమైన బడ్జెట్ అనివారు కొనియాడారు. 2047 కల్లా భారతదేశం ప్రపంచం లో నెంబర్ -1 స్థానంలో వస్తుందని అన్నారు.

బుచ్చి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారద్యంలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి చారిత్రాత్మక బడ్జెడ్ ప్రవేశపెట్టేరని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మీదు గా హై స్పీడ్ కారిడార్, పులికాట్‌లో బర్డ్ వా చింగ్ రూట్స్ ఏర్పాటు, గ్రామీణ రోడ్డు, వంతె నల నిర్మాణానికి నిధులు, బాలికలకోసం ప్రత్యేక హాస్టల్స్ కేటాయించడం అభినందనీయ మని అన్నారు.

అలాగే అమరావతికి పెద్దఎత్తున నిధులు కేటాయింపు, పోలవరం కి బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించడం ఆంధ్రప్రదేశ్‌కి పెద్ద పీట వేసిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఏపి భవిష్యత్తులకు బలమైన పునాది : బిజెపి రూరల్ అద్యక్షులు మనోహర్‌రెడ్డి



ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రూ పొందించిన బడ్జెట్‌లో ఏపి భవి ష్య త్తుకు బలమైన పునాది అని ప్రశం సించారు. ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్య త్తుకు బలమైన పునాది వేసేలా ఉం దని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకు నేం దుకు ఇది బలమైన బడ్జెట్. జాతీయ ప్రాజక్టు అయిన పోలవరంకి పెద్దఎత్తున నిధుల కేటాయింపు, అమరా వతికి నిధుల కేటాయింపు,హైస్పీడు కారిడార్ ఏపికి ఈ బడ్జెట్ ఉజ్వల భవిష్యత్తు నిస్తుంది.

## బుచ్చి అర్బన్ ఏరియాలో టైమింగ్ మార్చి ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చాలంటు కమిషనర్ కి బిజెపినేతల వినతి



బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త భారతీయ జనతాపార్టీ బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కమీషనర్ బాలకష్ణ కి జనతా వారధి కార్యక్రమంలో భాగంగా అర్జీ సమర్పించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో మంచినీటి కుళాయి తీసుకోవాలంటే డిపాజిట్ 3 వేల రూపాయాలు,నెలకి మంచినీటి పన్ను 30 రూపాయాలు కట్టించుకొని 24 గంటలు మంచినీళ్ళు ఇచ్చేవారని వారు తెలిపారు. నగర పంచాయితీగా మారిన తరువాత కూడా రెండు సంవత్సరాలు అదే విధంగా కొనసాగించారు. నూతనంగా నగర పంచాయితీ పాలక వర్గం ఏర్పడిన రెండు నెలలకే ఆనాటి ప్రభుత్వం మంచి నీటి పన్ను డిపాజిట్ 7 వేలు రూపాయాలు చేసింది.నెలకి మంచినీళ్ళు పన్ను 100 రూపాయాలుగా మార్చింది. ప్రజల నెత్తిన భారం వేశారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీగా మారిన తరువాత ప్రజలకు మంచినీళ్ళు ఉదయం 5 నుండి 10 గంటల వరకు, సాయింత్రం 5 నుండి 9 వరకు ఇస్తున్నారు. అంటే రోజుకి 24 గంటలలో 9 గంటలు మంచినీళ్ళు ఇస్తున్నారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో ఎక్కువ మంది కూలీ నాలి చేసుకునే వారే. చేనేత కార్మికులున్నారు. పాడి పరిశ్రమ ఆధారంగా వ్యవసాయ కార్మికులు, కర్షకులు మరియు చిరు వ్యాపారస్తులు చేసుకొని జీవిస్తుంటారు. వారు పనులకు పోయి ఇంటికి వచ్చే లోపల మంచి నీళ్ళు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు కూడా మంచినీళ్ళు లేక దిక్కులేని స్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. ప్రజల అవసరాల కోసం ఉదయం 5 గంటల నుండి మద్యహ్నం 12 గంటల వరకు ,సాయింకాలం 4 నుండి 9 గంటల వరకు మంచి నీళ్ళు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం అర్బన్‌లోని 20 వవార్డు రామచంద్రాపురంలో వీధిలైట్లు వెలగక అందకారంగా ఉంది వీధిలైట్లు వేసి అందకారం నుండి వెలుగు చూపించాలి. పాత మురికి కాలువలు పగలగొట్టి కొత్త మురికి కాలువ నిర్మించేటప్పుడు జెసిబితో అడ్డదిడ్డంగా పనిచేసి వీధులలోని రోడ్లు బాగా ద్వంసం అయినవి.వెంటనే రిపేర్ చేయాలని అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు.బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోల్ల నరసింహులు, అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, మహిళా మోర్చ అద్యక్షురాలు జడపల్లి రమణమ్మ, బిజెవైఎం మండల అద్యక్షులు తానా మణికంఠ, అర్బన్ ఉపాధ్యాక్షులు సందల నాగేశ్వరరావు, కోణం శ్రీనివాసులు, అర్బన్ కార్యదర్శి గాదంశెట్టి సురేష్, బిజెపి నాయకులు గంగపట్నం శ్రీనివాస్ తేజ, నీలం వెంకటేశ్వర్లు, ఊకోట శశి కాసా వెంకటాద్రి, కార్యకర్తలు పాల్గోన్నారు.

## చెవి సమస్యలపై అశ్రద్ధ చేయకండి



చిల్లకూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త చెవి సమస్యలపై అశ్రద్ధ వహించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని జ్యోతి రెడ్డి కోరారు.సోమవారం చిల్లకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ 18 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాన్ని సంస్థ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రెడ్డి ప్రారంభించి మొదటిసారిగా చెవి పరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థులకు మల్లం గ్రామానికి చెందిన రీచా సంస్థ పారామెడికల్ అధికారి వైద్య నిపుణులు డాక్టర్ కే లత, వారి సిబ్బంది పర్యవేక్షణలో ఉచితంగా చెవి పరీక్షలు, షుగర్ వ్యాధి పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో అనంతరం వారిలో ఉన్న సమస్యలను గుర్తించి వారికి అవస రమైన సూచనలు, మెరుగైన వైద్యం అందించేందుకు నెల్లూరు నారాయణ వైద్యశాలకు పంపనున్నట్లు ఎం. వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ స్తులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేస్తున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయిని వరదిరెడ్డి, జ్యోతి రెడ్డి, సులోచన రెడ్డి, పిడి శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ పైడి సీనయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త 12న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను 21.11 .2025వ తేదీన నుండి దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12వ తేది జరుగునున్న దేశవ్యాపిత సమ్మెలో మున్సిపల్ కార్మికులు జీతాలు పెంపు, సమ్మె కాలం జీతం ఒప్పందాల జీవోలు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోలేని పలు డిమాండ్ల పరిష్కారానికై ఒక రోజు సమ్మెలో, మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గూడూరు మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లుకి సమ్మె నోటీసు అందజేసారు. ఏఐటియుసి నాయకులు మందా రాఘవులు, సంపూర్ణమ్మ, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు అభినందనలు



కోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ఎపిపిఎస్ ప్రకటించిన గ్రూప్-2 పరీక్షల ఫలితాల్లో కోట మండలం చిట్టేడు గ్రామానికి చెందిన డొక్కా సుశ్మిత, ముత్యాలపాటి చైతన్య అనే వారు విజేతలుగా నిలిచారు. వారిద్దరు అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికయ్యారు. ఈ క్రమంలో సోమవారం వారిద్దరినీ చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల శ్రీనివాసులు శాలువాలతో సన్మానించి అభినందించారు. అదే క్రమంలో ఒక్కొక్కరికి రూ.5 వేలు నగదును ప్రోత్సాహకం కింద అందజేశారు. మారుమూల పల్లెలో ఇలాంటి ఆణిముత్యాలు ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మధు, సిఇఓ కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ హైమావతి, టిడిపి నాయకులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

................

## జెడ్పీలో పదోన్నతులు



నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచే స్తున్న పంచాయతీరాజ్ ఉద్యోగులు 10 మందికి పదోన్నతులుల భించాయి. వాటిలో పి. శ్రీనివాసులు జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ కార్యాలయం నెల్లూరు నుండి సీనియర్ సహాయకులుగా మండల ప్రజా పరిషత్ ఓజలికి 9 మందికి రికార్డ్ అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. వాటిలో జి శ్రీధర్ మోహన్ రికార్డ్ అసిస్టెంట్ డిప్యూటీ ఈఈ పిఆర్ఐ సబ్ డివిజన్ నెల్లూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విడవలూరుకి ఎన్ వసంతకుమారి, రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బద్దవోలు వెంకన్నపాలెం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనుపూరుకి ఏ మల్లికార్జున రావు, రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ కార్యాలయం నెల్లూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నపల్లి పాలెంకి ఎస్ సురేష్, రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న చెరుకూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడిగుంటపాలెంకు వి. ప్రసాద్ లైబ్రరీ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిపి గూడూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదెమ్మ సత్రంకి డి. జ్యోతి, రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊటుకూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నూరు బాలురు కి సి. దుర్గారావు, ల్యాబ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్రవాడ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిపాడుకి ఎం రాజ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ ఐటీడీఏ నెల్లూరు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటపోలూరుకి ఆర్. రవికుమార్ లైబ్రరీ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరటం పాడు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతసాగరం సంఘంకు పదోన్నతి ఉత్తర్వులును జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పీ సీఈవో ఎల్ శ్రీధర్ రెడ్డి జెడ్పీ డిప్యూటీ సీఈఓ జె. మోహన్ రావు చేతుల మీదుగా అందజేసారు. పై పదోన్నతులు కల్పించినందుకు జడ్పీ చైర్మన్‌కి జెడ్పి సీఈఓకి జెడ్పీ డిప్యూటీ సీఈఓకి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య, కార్యదర్శి వి దేవ ప్రసన్న కుమార్, కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

**జెడ్పీలో కారుణ్య నియమాకాలు** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు పదిమందికి కారుణ్య నియామకల క్రింద జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పి సీఈవో ఎల్ శ్రీధర్ రెడ్డి జడ్పీ డిప్యూటీ సీఈవో జె మోహన్ రావు చేతులు మీదుగా ఉత్తర్వులు అందజేసారు. పై ఉత్తర్వులు సహకరించిన చైర్మన్ సీఈఓ డిప్యూటీ సీఈవో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య, వి దేవ ప్రసన్నకుమార్, కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాను చర్యలు

### - 24 గంటల తనిఖీల కోసం ఫ్లైయింగ్ స్క్వాడ్ల ఏర్పాటు- ఫిర్యాదుల టోల్ ఫ్రీ నెంబర్ కోసం 8008304495 - విలేకరుల సమావేశంలో జేసీ మొగిలి వెంకటేశ్వర్లు



నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త రేషన్ బియ్యం(పీడీఎస్) అక్రమ రవాణాను నివారించి అడ్డుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు చెప్పారు. సోమవారం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు 24 గంటలు పనిచేసేలా జిల్లాలో రెండు మొబైల్ ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములో పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు ఉంటారని చెప్పారు. ఈ మొబైల్ ఫ్లైయింగ్ స్క్వాడ్లో రోజూ రెండు షిఫ్టుల్లో పనిచేస్తాయని చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒక స్క్వాడ్, సాయంత్రం ఆరు నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ఒక స్క్వాడ్ పనిచేస్తుందని చెప్పారు. ఒక్కొక్క స్క్వాడ్ టీములో ఆరుగురు సభ్యులు ఉంటారని చెప్పారు. వీరితో పాటుగా అక్రమ రవాణా ఆడుకునేందుకు ప్రజల నుంచి సమాచార సేకరణ కోసం టోల్డీ సంబరు ఏర్పాటు చేశామని చెప్పారు. టోల్ ఫీసంబరు 8008304495గా పేర్కొన్నారు. ప్రజలు ఏ క్షణమైనా ఈ నంబరుకు ఫోన్ చేసి రేషన్ బియ్యం అక్రమ రవాణా వివరాలు చెప్పవచ్చని అన్నారు. డీలర్లు కొందరు డబ్బులు ఇచ్చి, బియ్యం కార్డుదారులకు ఇవ్వటం లేదని, దీనిపై ఏమి చర్యలు తీసుకుంటారని జేసీని విలేకరులు ప్రశ్నించగా, అలాంటి పిర్యాదులు అందితే తక్షణ కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని జాయింట్ కలెక్టర్ చెప్పారు.

## బిట్రగుంటకు రైల్వే పరంగా పూర్వ వైభవాన్ని కృషి

### టిడిపి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



బిట్రగుంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం బిట్రగుంటను రైల్వే పరంగా పూర్వ వైభవానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర చెప్పారు. మండల కేంద్రమైన బోగోలులో టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, జిల్లా మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, కావలి ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి అందరు సహకారం తీసుకొని రైల్వేకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి కూడా తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం చర్చిస్తామన్నారు తమ హయాంలో 2019 వ సంవత్సరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మండలంలో చేపట్టామని అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులన్నీ ఆగిపోయాయన్నారు వాటన్నింటినీ అందరి సహకారంతో పూర్తి చేస్తామన్నారు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు నివసించిన జువ్వలదిన్నె గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. త్వరలో నియోజకవర్గం లోని దామవరంలో విమానాశ్రయం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జువ్వలదిన్నెలో పూర్తయిన షిప్పింగ్ హార్బర్ ను కూడా జాతికి అంకితం చేయడం జరుగుతుందన్నారు. అన్ని విధాల వెనుకబడిన బోగోలు మండలాన్ని కూటమి ప్రభుత్వంలో అగ్రగామిగా చేస్తామన్నారు. మండల టిడిపి కన్వీనర్ ఎం నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సుధీర్ బాబు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే కోవూరు అభివృద్ధి



కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో శాసనసభ్యులుగా ఎవరు ఉన్నా అభివృద్ధి మాత్రం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులు, అనంతరం ప్రసన్నకుమార్‌రెడ్డి, అనంతరం పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు తెలుగుదేశం ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలోనే కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రస్తుతం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాలనలో అసలు అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించడం దారుణమన్నారు. ఈ 19 నెలల కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న కిసాన్ సెజ్‌లో త్వరలో పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. వేమిరెడ్డి దంపతులు ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో పాటు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రజలు ఘోరంగా ఓడించినా వైసీపీ నాయకుల్లో ఎటువంటి మార్పు లేదన్నారు. అందుకు నిదర్శనం నిన్నటి మాజీ మంత్రి అంబటి రాంబాబు నుంచి నేటి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వరకు సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా వారు తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## బోజ్జనపల్లిలో విలువైన ప్రభుత్వ స్థలం కబ్జాకు రంగం సిద్ధం



బోజ్జనవల్లి(రావూరు), ఫిబ్రవరి 2ప్రభాతవార్త మండలంలోని బోజ్జనవల్లి పంచాయితీ పరిధిలోని రాపూరు..నెల్లూరు రోడ్డులో ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పాలిటెక్నిక్ కళాశాల పక్కనే వున్న ఎంతో విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. ఇందులో బాగంగా సోమవారం రాపూరుకు చెందిన కొంత మంది ఈ ప్రభుత్వ స్థలంలో జెసిబి, ట్రాక్టర్‌లు పెట్టి చదును చేశారు. విషయం తెలుసుకున్న బోజ్జనపల్లి గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని వారితో వాదనకు దిగారు. ఇందుకు వారు తమకు ఈ స్థలానికి సంబంధించి పత్రాలు వున్నాయని బుకాయించారు. దీంతో వారు పత్రాలు చూపాలని డిమాండ్ చేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి భూమి ఆక్రమణ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లడంతో వారు వెళ్లి ఆక్రమణ దారులను పంపివేశారు. ఈ సందర్భంగా బోజ్జనపల్లి గ్రామస్తులు పలువురు తమ గ్రామంలోని నిరుపేదలైన ఇంటి స్థలం లేని వారికి ఈ స్థలంలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ప్రజా విజ్ఞప్తుల దినంలో డిటి అశోక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి రాపూరు మండలంలో సాగుతున్న ప్రభుత్వ భూ ఆక్రమణలకు చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## సింహపూరి మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం



నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు వినతి పత్రం సమర్పించారు.మేదరకుల సాంప్రదాయ కార్య క్రమాలు, వివాహ శుభకార్యాలు మరియు 10 మంది కలసి ఏదో ఒక సమావేశం నిర్వహించుకొనుటకు ప్రస్తుతంతాము నివసించుచున్నటువంటి పరిసర ప్రాంతాలుఅంత సౌకర్యవంతంగా, నివసించుటకు వీలుకాక చాలా ఇబ్బందికరంగా వుంటున్నాయని, అందువలన ప్రైవేటు కళ్యాణ మండపాలు, వసతి సౌకర్యముల కొరకు అధిక మొత్తంలో ఖర్చు చేయవలసియున్నదని, అత్యంత వెనుకబడిన తరగతులకు చెందినవారికి, నెల్లూరు నగరం బి.సి. మేదర కమ్యునిటీ హాలు మంజూరు చేయవలయునని జిల్లా మేదరసంఘము జిల్లా ప్రెసిడెంట్‌నాగినేని సతీష్,తదితరులు వచ్చివినతిపత్రం సమర్పించారు.

## కాకాణి, పర్వతరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన దామిశెట్టి





కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా దామిశెట్టి సుధీర్‌నాయుడు ఎంపిక అయిన సందర్భంగా సోమవారం జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు కాకాణి గోవర్థన్‌రెడ్డిని, నెల్లూరు పట్టణ వైఎస్ఆర్ సిపి ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి దుశ్శాలవాలతో భారీగా గజమాలతో ఘనంగా సత్కరించి స్వర్గీయ వైఎస్ఆర్ ప్రతిమలను అందజేసి తనకు పదవిని వచ్చేందుకు సహకరించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుదీర్‌నాయుడు మాట్లాడారు తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన వైఎస్ఆర్ సిపి అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జగన్ అన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడమేనా ప్రథమ లక్ష్యం అని తెలిపారు. ఈకార్యక్రమంలో కావలి మాజీ కౌన్సిలర్ కలికి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి మహిళా అధ్యక్షురాలు నందనవనం సీతామహాలక్ష్మి నాయకులు అల్లిప్రసాద్, పాత బోయిన వేణుగోపాల్, కొండా స్మైలాబ్ రావు, ఎంపిటిసి అమిరిశెట్టి వెంకటయ్య, వల్లూరు కాశీపతి, రమేష్, ఉదయ్, పురిణి, వెంకట్రావ్, మరియు కుటుంబసభ్యులు జి.రమేష్‌బాబు, దామిశెట్టి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే కళాశాలల అనుమతులు రద్దు



నెల్లూరు,ఫిబ్రవరి2 ప్రభాతవార-విద్య జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ విద్యార్థుల ప్రయోగ పరీక్షల్లో కళాశాలల యాజ మాన్యం అవకతవకలను పాల్పడితే ఆయా కళాశాలల గుర్తింపును రద్దుచేస్తామని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. ఇంటర్ ప్రయోగపరీక్షలు జరుగున్న కేంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. మాట్లాడుతు రెండవ రోజు జరిగిన ప్రయోగ పరీక్షల్లో ఉదయం సెషన్స్‌లో 4743మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4597మంది హాజరు అయ్యారని, 146 మంది గైర్హాజరైయ్యారన్నారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో 4310మంది హాజరు కావాల్సి ఉండగా 4224 మంది హాజరు అయ్యారని, 86మంది గైర్హాజరైయ్యారన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలను తాము ఉపేక్షించబోమన్నారు. సిసి కెమెరాల మధ్య ఈ పరీక్షలను అత్యంత పారదృకంగా జరుపుతున్నామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాని కోరారు.కాగా జిల్లాలోని పరీక్షాల్లో 6 కేంద్రాలను ఆర్ఐఓ, 9 కేంద్రాలను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, 15 కేంద్రాలను ఫ్లైయింగ్‌స్క్వాడ్ సభ్యులు తనిఖీచేశారు.

## పోలీస్ స్టేషన్‌లో కాకాణి పిర్యాదు



నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: పవిత్రమైన తిరుమల లడ్డుపై అనేక అనుమానాలు, ఆధారరహిత ఆరోపణలు అన్నీ అసత్యమని సిబిఐ రిపోర్టు ఇచ్చినప్పటికీ ఇంకా కొంతమంది తప్పుడు ప్రచారాలు, అసత్యాలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వారి మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వేదాయపాలెం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ ఉద్దేశ పూర్వకంగా, రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న వారిని గుర్తించివిచారించి, తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరామన్నారు. వైసీపీకి వ్యతిరేకంగా, దురుద్దేశంతో, కుట్రలకు పాల్పడుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారి వెనక ఎవరున్నారనేది గుర్తించి, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆటవిక పాలన రాజ్యమేలుతుందని, ఎక్కడ చూసినా దాడులు, దోపిడీలు,దౌర్జన్యాలు,హత్యా యత్నాలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. లడ్డూ వ్యవహారంలో గత ప్రభుత్వంలో పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి, వై వీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిల మీద నిందలు వేసే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. సిబిఐ, సిట్ విచారణలో నిజా నిజాలు బయటకువచ్చాయన్నారు. నేడు అదే అసత్యాలను ఫ్లెక్సులు, బ్యానర్ల రూపంలో ఏర్పాటు చేయడం ఏమాత్రం సరి కాదని హితవు పలికారు. ఆ ఫ్లెక్సీలను తొలగించమని కోరితే, మాజీ మంత్రుల ఇండ్లపై దాడి చేస్తారా మీరు చేసే తప్పులను మేం ప్రశ్నిస్తున్నామని చంపేస్తారా అంటూ ఆయన ప్రశ్నించారు. పచ్చగా ఉన్న మన ఆంధ్ర రాష్ట్రం కూటమి పాలనలో రావణ కాష్టంలా రగిలి పోతుంది. ఆటవిక పాలనతో అతలాకుతులమోతుందని విమర్శించారు. కేవలం లడ్డూ వ్యవహారంలో డైవర్షన్ కోసం మాత్రమే ఈ దాడులకు తెగించారని అన్నారు. గీతం యూనివర్సిటీకి 5 వేల కోట్ల భూముల అప్పగింత వ్యవహారాన్ని ప్రక్కదార పట్టించేదానికి ఇదో రకమైన డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు. పోలీసులు పక్షపాత ధోరణి విడనాడాలని హితవు పలికారు. తమ పిర్యాదుల మీద కేసు రిజిస్టర్ చేసి, ఆ ఫ్లెక్సీలను ఎవరు కట్టారు, ఎవరు కట్టించారు, ధన సహాయం ఎవరు చేశారు. ఎవరి ప్రొద్బలంతో కట్టారో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ అమలు అవుతోంది : మాజీ మంత్రి




గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త కూటమి పాలనలో రాష్ట్రంలో రోజు రోజుకి కక్ష సాధింపు చర్యలు ఎక్కువయ్యాయని, ఇటువంటి చర్యలు మం చిది కాదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలోని పార్టీ కార్యాల యంలో గూడూరు నియోజకవర్గం పార్టీ సంస్థాగత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆడబిడ్డ నిధి పేరుతో ఆడబిడ్డలకు ద్రోహం చేశాడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చావు అని ప్రశ్నించారు. చంద్రబాబు అభివృద్ధి అంటే మద్యం డోర్ డెలివరీ ఇవ్వడం అని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. తిరుమల లడ్డు పై చంద్రబాబు సత్య ప్రచారాలు చేశాడన్నారు. లడ్డులో ఎలాంటి జంతువు కొవ్వు కలపలేదు అని సీబీఐ తేల్చింది అని తెలిపారు. పవన్ కళ్యాణ్ లడ్డులో కొవ్వు కలిసింది అని స్వార్థం రాజకీయం దుర్మార్గం అని తెలిపారు. సనాతన ధర్మ రక్షణ కోసం దొంగ దీక్ష చేసి తిరుమల మెట్లను శుభ్రం చేసినట్లు హడావిడి చేశాడు అన్నారు. రేవంత్ రెడ్డితో చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి పోతిరెడ్డిపాడు జలలు తరలిస్తున్నారని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు పై కక్ష పూర్వకంగానే కేసులు కట్టారు. రాంబాబు ఇల్లు ధ్వంసం చేసిన వారి పై ఇప్పటి వరకు చర్యలు చేపట్టకపోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పోలీసులు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి మేరిగ మురళీధర్, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి, పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మెట్ట రాధాకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.